క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో చేరిక



రేపల్లె రూరల్: రేపల్లె మండలం రాజుకాల్వ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చెన్ను రాము, విశ్వనాథపల్లి అంకరాజులు టీడీపీని వీడి సోమవారం వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ మోపిదేవి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తలశిల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో కాపులకు ప్రాధాన్యం



చావలి(వేమూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కాపులకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్ అన్నారు. వేమూరు మండలంలోని చావలి గ్రామంలో ఎన్నికల ప్రచారం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ వైఎస్సార్ సీపీలో కాపులకు రెండో స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో కాపు కులానికి చెందిన ఐదుగురు ఎమ్మెల్యే అభ్యర్థులకు సీట్లు ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగు దేశం పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లాలో కాపులకు ఎన్ని సీట్లు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. వరికూటి అశోక్‌బాబు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీలో కాపులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని చెప్పారు. నియోజక వర్గంలో ఎస్సీల తర్వాత కాపులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల మోహన్, మాజీ జెడ్పీటీసీ విష్ణుమొలకల వెంకటేశ్వరరావు, గాజుల హేమలత, ఎంపీపీ యల్లమాటి మోహన్, విష్ణుమొలకల వెంకట రెడ్డియ్య, బొల్లిముంత ఏడుకొండలు, గాజుల భాను ప్రకాశ్, గాజుల వెంకట కృష్ణారావు, గాజుల చిన భాను, గోపాలం రాము, సోమరౌతుని శివనాగేశ్వావు, సోమరౌతు పాండు రంగారావు, విష్ణుమొలకల వాలేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మానవీయ విలువలు నేర్పాలి



భట్టిప్రోలు: భట్టిప్రోలులో భగవాన్ సత్యసాయి బాబా మాతృమూర్తి ఈశ్వరాంబ సంస్మరణ దినం పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి భజన మండలి నిర్వాహకులు మాట్లాడుతూ తల్లిదండ్రులే పిల్లలకు తొలి దైవాలని వారిని పూజిస్తే దైవాన్ని పూజించినట్లేనని సత్యసాయి బాబా తన ఉపన్యాసాల్లో ఉద్బోధ చేసేవారన్నారు. బాబా చూపిన మార్గంలో విద్యార్థులు నడిచేందుకు బాలవికాస్ కార్యక్రమాల ద్వారా వారిలో ఆధ్యాత్మిక, మానవీయ విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా బాలవికాస్ చిన్నారులు శ్లోకాలు, నృత్యాలు, నాటికలు ప్రదర్శించారు. బాలవికాస్ గురువులు తూనుగుంట్ల నాగమణి, మానేపల్లి శశికళ, మద్దుల నళిని తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని భజన మండలి కన్వీనర్ మానేపల్లి సుబ్బారావు పర్యవేక్షించారు.

జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమం

పిట్టలవానిపాలెం: కుల, మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమాభివృద్ధి ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే నని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని భవనంవారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని చోడిపాలెం, ఎస్సీ కాలనీలలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కొనసాగుతుందని అన్నారు.బాపట్ల శాసన సభ్యునిగా కోన రఘుపతిని మూడవసారి ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు, చందోలు బండ్లమ్మ దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభాకర్‌రెడ్డి, కాంతారావు, స్థానిక నాయకులు ఉన్నారు

జగనన్న రాకతో పరవశించిన రేపల్లె

- అన్ని ప్రాంతాల నుంచి జనం భారీగా తరలి రావడంతో జనసంద్రంగా మారిన పట్టణం
- పెద్దా చిన్నా తారతమ్యాలు లేకుండా జగనన్నను చూసి కేరింతలు కొట్టిన జనం
- జైజగన్ నినాదాలతో దద్దరిల్లిన సభా ప్రాంగణం



నిజాంపట్నంలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీ మోపిదేవి సోదరుడు హరనాథబాబు



వాహనానికి వైఎస్సార్ సీపీ జెండాలను కట్టుకుని అభిమానం చాటుకున్న దివ్యాంగుడు

రేపల్లె రూరల్, చెరుకుపల్లి: జననేత జగన్‌మోహన్ రెడ్డి రాకతో రేపల్లె పట్టణం జన సంద్రమైంది. అభిమాన నేతను చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన అభిమానులతో పట్టణం కిక్కిరిసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రేపల్లెకు విచ్చేయటంతో రేపల్లె నియోజకవర్గంలోని నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. నియోజకవర్గంలోని రేపల్లె పట్టణం, రేపల్లె మండలం, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల నుంచి గ్రామ గ్రామాలు, వాడ వాడల నుంచి ప్రజలు విచ్చేయటంతో రేపల్లె పట్టణం అశేష జనవాహినితో సంద్రాన్ని తలపించింది. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించటంలో ముందుండే జగన్‌మోహన్‌రెడ్డి రియల్ హీరో అంటూ ప్రజలు ఆయనను చూసేందుకు తండోప తండాలుగా ప్రచార సభకు విచ్చేయటంతో రేపల్లె పట్టణం ప్రజల అభిమానంతో కిక్కిరిసిపోయింది. యువత, ప్రజలు జై జగనన్న.. అంటూ కేరింతలు కొట్టారు. నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి ఎంపీపీలు చింతల శ్రీకృష్ణయ్య, మోపిదేవి హరనాథబాబు, విజయ నిర్మల, మత్తి దివాకర రత్నప్రసాద్, చెరుకుపల్లి జెడ్పీటీసీ మర్రివాడ వెంకట పావనిల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు భారీ బైక్, ఆటో ర్యాలీలతో రేపల్లె తరలివచ్చారు.

సీఎం జగన్ సభకు తరలిన అభిమానులు

నిజాంపట్నం: రేపల్లెలోని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి వేలాది సంఖ్యలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. సోమవారం రేపల్లెలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సర్కిల్లో సీఎం ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనడంతో ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, ఆయన సోదరుడు మోపిదేవి హరనాథబాబుల ఆధ్వర్యంలో వేలాది ద్విచక్ర వాహనాలు, ప్రత్యేక వాహనాల్లో వేల సంఖ్యలో ప్రజలు నిజాంపట్నం నుంచి రేపల్లెకు తరలివెళ్లారు. ఈ ర్యాలీని మోపిదేవి హరనాథబాబు, మాజీ జెడ్పీటీసీ ప్రసాదం వాసుదేవ, సహకార సొసైటీ అధ్యక్షులు మరకా శ్రీనివాసరావు, కన్నా భూశంకర్‌లు ప్రారంభించారు. భారీ ర్యాలీగా తరలి వెళ్లడంతో వైఎస్సార్ సీపీ కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది.

అవ్వాతాతల నోట జగనన్నినాదం

ఆ అయ్య ఇచ్చే పింఛనే నాకు ఆధారం



మా లాంటి ముసలివారికి అండగా ఉంటున్న జగన్‌మోహన్‌రెడ్డికి దేవుడు అంతా మంచే చేస్తాడు. నాకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. భర్తతో పాటు కుమారుడు మృతి చెందటంతో ఒంటరిగా ఉంటున్నాను. జగనయ్య అందించే ఫించన్ నాకు జీవనాధారం. ప్రతి నెల 1వ తేదీ తెల్లవారు జామునే వలంటీరు ద్వారా ఫించన్ పంపిస్తున్న ఆ అయ్యకు అండగా ఉంటాను.

జీ.నాగరత్నం, రేపల్లె.

జగన్ ప్రభుత్వ పాలన బాగుంది



జగన్ ప్రభుత్వ పాలన చాలా బాగుంది. ఈ ప్రభుత్వంలో డ్వాక్రా రుణాలు, వడ్డీ మాఫీ అవ్వటంతో పాటు చేయూత పథకం ద్వారా మూడు సంవత్సరాల పాటు లబ్ధిపొందాను. నా మనుమరాలికి అమ్మ ఒడి పథకం ద్వారా డబ్బులు పడుతోంది. పేదల కష్టాలు తీర్చేలా పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటాం.

చుండూరు కుమారి, నల్లూరుపాలెం, రేపల్లె మండలం.

జగనయ్య ప్రభుత్వం.. రైతు ప్రభుత్వం



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారు. రైతు కష్టం తెలిసిన వ్యక్తిగా ఖరీఫ్ పంట సాగు చేసేందుకు సిద్ధమయ్యే రైతులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెట్టుబడి సాయం అందించటం బాగుంది. వ్యవసాయ అధికారులతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందిస్తున్నారు. వారిచ్చే సలహాలు, సూచనలతో పంటలు సాగుచేసి అధిక దిగుబడులు పొందుతున్నాం.

ఎం.దానయ్య, చెరుకుపల్లి.

జగన్‌బాబుకు అండగా ఉంటా



సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటాను. నాకు ఊహ వచ్చిన తరువాత ఏ ఒక్క ముఖ్యమంత్రి ఇంత సంక్షేమం అందించిన దాఖలాలు లేవు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగితేనే పేదలు బాగుంటారు. ఆయన ప్రభుత్వంలో రైతు భరోసా పొందటంతో పాటు పింఛను ద్వారా లబ్ధిపొందాను.

షేక్ మస్తాన్‌వలి, కనగాల, చెరుకుపల్లి మండలం

జనం చల్లగా ఉండాలంటే జగన్ సీఎం కావాలి



పేదలు సల్లంగా జీవించాలంటే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ఉండాలి. తండ్రికి మించిన పాలన అందిస్తూ పేదల నేతగా జగన్‌మోహన్‌రెడ్డి గుర్తింపు పొందారు. ఆయన మరోమారు ముఖ్యమంత్రి అయి పేదల సంక్షేమానికి మరింత సాయం అందించాలి. జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తాను.

కనపర్తి దత్త, బేతపూడి, రేపల్లె మండలం.

పేదల గుండెల్లో కొలువైన నాయకుడు సీఎం జగన్



పెదపులివర్రులో మహిళలతో ముచ్చటిస్తున్న అశోక్‌బాబు సతీమణి లక్ష్మి

పెదపులివర్రు(భట్టిప్రోలు): అర్హత ఒక్కటే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు సతీమణి లక్ష్మి అన్నారు. సోమవారం భట్టిప్రోలు మండలంలోని పెదపులివర్రు గ్రామంలో ఆమె పర్యటించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తన భర్తను, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌లను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, గ్రామ పార్టీ కన్వీనర్ కొనకాల శ్రీనివాస రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నిమ్మగడ్డ ప్రమీల, జంపని మునిలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు నీలా రమేష్, దావూరి నాగమల్లేశ్వరరావు, పంచాయతీ వార్డు సభ్యులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

జగనన్నను సీఎం చేయడమే లక్ష్యం

భట్టిప్రోలు: ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎస్సీ నియోజకవర్గాల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీకి ఎస్సీ ఓట్లు పడేలా దళిత వాడల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బరిగల కోటేష్ తెలిపారు. భట్టిప్రోలు బౌద్ధ స్థూపం వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక సీట్లు వైఎస్సార్ సీపీ కై వసం చేసుకుంటుందని అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా చైర్మన్ కత్తెర హెనీక్రిస్టీనా–సురేష్ దంపతులు ధనమే ధ్యేయంగా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కత్తెర క్రిస్టీనా కులం, మతం చెప్పకుండా అవసరాలకు అనుగుణంగా దేవుళ్లను సైతం మారుస్తూ ఉంటారని ఆరోపించారు.

వైఎస్సార్ సీపీలోకి మాడా సుబ్రహ్మణ్యం



మాడా సుబ్రహ్మణ్యంను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కోన




ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించిన మాడా సుబ్రహ్మణ్యం అనుచరులు

- సీఎం వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరిక
- పార్టీ కండువాలు కప్పి మాడా సుబ్రహ్మణ్యంతో పాటు ఆయన అనుచరులను ఆహ్వానించిన కోన రఘుపతి
- పార్టీలో సముచిత స్థానం కల్పించనున్నట్లు వెల్లడి


బాపట్ల: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి రావటం పార్టీ క్యాడర్‌లో జోష్ నింపిందని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. రేపల్లెలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో కోన నాయకత్వంలో మాడా సుబ్రహ్మణ్యం పార్టీలో చేరారు. అనంతరం తన కార్యకర్తలతో అక్కడ నుంచి ప్రదర్శనగా వెళ్లి కోన సమక్షంలో తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ కర్లపాలెం మండలంలో బలమైన నాయకుడుగా ఉన్న మాడా సుబ్రహ్మణ్యం పార్టీలో చేరటం ఎంతో సంతోషకరమన్నారు. మాడా సుబ్రహ్మణ్యం సర్పంచ్‌గా ఆ గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీలో ఉండి కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థతో చేపట్టిన పనులపై ఎన్నో సార్లు వ్యక్తిగతంగా అభిమానించిన విషయాన్ని కోన గుర్తు చేసుకున్నారు. మాడా సుబ్రహ్మణ్యంకు పార్టీలో మంచి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తనను ఆకర్షించాయని చెప్పారు. బాపట్ల నియోజకవర్గంలో శాంత స్వభావుడు, పేదలకు అండగా ఉండే కోన రఘుపతితోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని భావించి పార్టీలో చేరటం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం 30 సంవత్సరాలు కష్టపడి పని చేసినప్పటికీ ఎవరు పట్టించుకోలేదని, ఆ పార్టీలో కష్టపడే వారికి అవకాశాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, బార్గవి సురేష్, పార్టీ మండల అధ్యక్షులు ఏడుకొండలు, కాగిత సుదీర్‌బాబు, కోకి రాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.

భారీ ర్యాలీ నిర్వహించిన సుబ్రహ్మణ్యం అనుచరులు

కర్లపాలెం: నల్లమోతువారిపాలెం సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం వైఎస్సార్ సీపీలో చేరుతున్న సందర్భంగా కర్లపాలెం, పీవీపాలెం మండలాల్లోని టీడీపీ, వైఎస్సార్ సీపీ శ్రేణులు వందలాది బైక్‌లు, ఆటోలతో పిట్టలవానిపాలెం మండలం రెడ్డిపాలెం సెంటర్ నుంచి బాపట్లలోని ఎమ్మెల్యే గృహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, నాయకులు ఆట్ల నాగేశ్వరరెడ్డి, పేరాల వెంకటసురేష్, అక్కల శ్రీనివాసరెడ్డి, యల్లావుల సరేష్ రాదవ్, భావన్నారాయణ, యారం ఇసాక్, గొర్రుముచ్చు మీరయ్య, కూచిపూడి శ్యామ్యూల్ జాన్, తాజ్, దొంతిరెడ్డి శివారెడ్డి, షంషేర్, శివశంకర్‌రెడ్డి, బాబూరావు తదితరులు ఉన్నారు.



నగరం మెయిన్ సెంటర్‌లో జన సందోహం



నగరం నుంచి ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళుతున్న పార్టీ శ్రేణులు

ఆనందం అంబరమంటిన వేళ

నగరం: రేపల్లెలో సోమవారం జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు మండలం నుంచి భారీగా వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలివెళ్లారు. ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వాహనాలలో తరలివెళ్లారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీల నుంచి ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలపై జనం బయలు దేరారు. ఉదయం 8గంటల నుంచే పార్టీ శ్రేణులు తండోపతండాలుగా బయలుదేరడంతో రేపల్లె వెళ్లే రహదారులు జన సంద్రంగా మారాయి.

సంక్షేమం అందాలంటే ఫ్యాన్ తిరగాల్సిందే



భట్టిప్రోలులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు

భట్టిప్రోలు: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన చూసి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. భట్టిప్రోలు మండలం గొరిగపూడి పంచాయతీ పరిధిలోని దాసరిపాలెంలో మాతంగి రత్నకుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మాతంగి రవీంద్ర, కంచర్ల లక్ష్మణరావు, దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. భట్టిప్రోలులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ దారా రవి కిరణ్మయి, కుందేటి రమేష్, ఎంపీటీసీ సభ్యులు గద్దె సుశీల, కొతరపు పద్మావతి, పంచాయతీ వార్డు సభ్యులు అబ్దుల్ కరీమ్, పెరికల శ్యామ్, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దుల గిరిధర్, దారా చెన్నయ్య, టి.వెంకటేశ్వర్లు, ఎస్ మనోహర్, ఎంఏ రహమాన్, పీఏస్సార్ ప్రసాద్, అబ్దుల్లాబేగ్, జె.దయమ్మ, జంపని రాజమ్మ, కె.వెంకట్రామయ్య, కె.భూషణరావు, జానీ, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers, TV)
DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **ASHOK BABU VARIKUTI,**
H.No.6-176, Sivalayam Vedi, Kuchipudi Village,
Amruthalur Mandal, Bapatla District, Andhra Pradesh - 523213

Name of political party : **YUVAJANA SHRAMIKA RYTHU CONGRESS PARTY (YSR Congress Party)**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTIONS - 2024**

*Name of Constituency : **89, VEMURU ASSEMBLY CONSTITUENCY (SC)**

I, **ASHOK BABU VARIKUTI** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) PENDING CRIMINAL CASES

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	NIL	NIL	Pending	FIR No.- 53/2024 of Amruthalur PS, 505(2), 171-C (2) (a) r/w 171-F IPC, 123 (2) (a) (i) RPA 1951
2.	1st Junior Civil Judge, Podili	CC No 166/2018 of Marripudi P.S	Pending	FIR No. - 12/2018 of Marripudi P.S., 143, 341, 186, 188 of IPC R/W.149 of IPC
3.	2nd Additional Junior Civil Judge, Kandukur	CC NO 328 OF 2019	Pending	FIR NO. 102/2018 of Kondepi PS, Sec 143, 188 R/W 34 IPC
4	The VII Additional District and Session Judge Ongole	SC.SPL 20 of 2022 Tangutur PS	Pending	FIR No. - 192/2018 of Tangutur PS,143,147,148, 324,506 R/W 149 IPC 3(1)(R)(S), 3(2) (Va) (PoA) SC, ST Act
5	6-JMFC, SPL.MOBILE COURT, Ongole.	CC No 489/2020 of Tangutur P.S	Pending	FIR NO. 167/2017 of Marripudi P.S.,Sec 143, 341, 186, 506 R/W.149 of IPC
6	1st Junior Civil Judge	Cirem No 274/2015 of Piduguralla Ps	Pending	FIR No. - 221/2014 Piduguralla PS, 420 and 506 IPC
7	Spl. JFCM, for Railways, Nellore	STC No.2832/2018	Sentenced to pay fine of Rs.4,500/- for the offence U/Sec.145(b), 146,147 &174(a) Railways Act. The fine amount of Rs.4,500/- was paid on 07-01-2019 i.e., on the date of order of the above Court	Sec 145(b), 146, 147 & 174(a) of Railways Act

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl. No.	Name of the Court &date(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **ASHOK BABU VARIKUTI**